# సంగీతం నేర్పిన భూతాలు

## GHOST STORY

రాత్రి సమయం... ప్రచండ మారుతంతో కూడిన వర్షం... భీభత్సంగా కురుస్తున్నది. దూరంగా ఎక్కడో ఫెళ ఫెళా ర్భాటాలతో చెట్లు విరిగిన చప్పుడు.

ఏడు సంవత్సరాల రోజ్ మేరీ బ్రౌన్, భీతితో నిండిన కళ్ళతో గాజు కిటికీల అవతల కనిపిస్తున్న భీభత్సాన్ని చూస్తున్నది.

ఫైటర్ విమానాలు నెత్తిమీద దూసుకు పోతున్నట్లుగా ఉరుముల మోత... తళుక్కున మెరిసి, ఆకాశంలో అల్లుకుపోతున్న మెరుపు కాంతులు, గాజు కిటికీల మీద పడి ప్రతి ఫలిస్తున్నాయి.

సడన్‌గా ఒక మెరుపు కిటికీలోంచి ఆ గది లోకి దూసుకు వచ్చినట్లయింది.

రోజ్ మేరీ భయంతో పెద్దగా కేక పెట్టబోయింది... కానీ ఆ కేక ఆమె గొంతు పెగలి బయటకు రాలేదు. కారణం... ఆమె మంచానికి సమీపంలో ఒక వృద్ధుడు కనిపించాడు.

"అమ్మాయీ! భయపడకు... భగవంతుడు నిన్ను ప్రపంచంలో కెల్లా గొప్ప మ్యూజిక్ కంపోజర్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించాడు. ఆ ప్రయత్నంలో భాగమే నా రాక..." వెంటనే అతడు అదృశ్యమైపోయాడు.

మరునాటి నుండి రోజ్ మేరీ తన గత జన్మ తాలూకు అనేక రహస్యాలను తల్లిదండ్రులకు చెప్పటం మొదలుపెట్టింది. మొదట్లో వాళ్ళు వాటిని అర్థం పర్థం లేనివిగా భావించారు. క్రమంగా వాళ్ళు ఆమె మాటల్లోని సత్యాన్ని గ్రహించారు.

"బేబీ! రోజ్ మేరీ! ఇవన్నీ నీకెలా తెలుస్తున్నాయమ్మా? గత జన్మ నీకు అంత బాగా గుర్తుందా?" తండ్రి అడిగాడు.

"డాడీ! నాకు చాలా భూతాలతో ఫ్రెండ్షిప్ ఉంది. రాత్రి పూట వాళ్ళందరూ వచ్చి నా గత జన్మ గురించేగాక, ఎన్నో ఇతర విషయాలు కూడ చెప్తుంటారు.

ఆ మాటలకు ఆమె తల్లిదండ్రులకు తల తిరిగినట్లయింది.

పది సంవత్సరాల వయస్సులో రోజ్ మేరీ ప్రముఖ మ్యూజిషియన్ ఫ్రాంజ్ లిట్జ్ ఫోటోను చూసింది. వెంటనే ఆమెకు మూడేళ్ళ క్రితం




Edited Printed and Published by *D. BHEEM REDDY* for Kakatiya Publications, 6-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001. Phone: 201181. Madras Office: 149, Hobibullah Road, Plot No: 7, T.Nagar, Madras-600 017, Phone:8252940, Printed at *M/s CARD BOX COMPANY*, Offset Printers, Nampally Station Road, Hyderabad-500 001. Phone: 201718.

తనకు కనిపించిన వృద్ధుడే ఫ్రాంజ్‌లిట్జ్ అని అర్థం అయింది. క్రమంగా రోజ్‌మేరీ నలభై సంవత్సరాల వయస్సుదైంది. అయితే ఆమెకు మ్యూజిక్ కంపోజర్‌గా లండన్‌లో కూడ గుర్తింపు రాలేదు. అటువంటప్పుడు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మ్యూజిక్ కంపోజర్ కావటం దురాశ మాత్రమే.

సడన్‌గా 1964లో ఆమె భర్త మరణించాడు. రోజ్‌మేరీకి జీవితం శూన్యమనిపించింది. జీవితం మీద ఆసక్తి తగ్గి పోయింది. సరిగ్గా అదే సమయంలో ఆమె భూత మిత్రులు ఆమెకు సహాయం చెయ్యటానికి రంగంలోకి దిగారు.

అందరి కన్నా ముందు ప్రత్యక్షమయినవాడు 'ఫ్రాంజ్‌లిట్జ్'. రోజ్‌మేరీ తనకు చిన్నతనంలో కనిపించిన వృద్ధుడిగా అతడ్ని గుర్తించింది.

"అమ్మాయీ! నేను నా మాట నిలబెట్టుకోటానికి వచ్చాను' అన్నాడు ఫ్రాంజ్‌లిట్జ్.

ఆ రోజు నుండి అతడు తను సృష్టించిన ప్రసిద్ధమైన ట్యూన్స్, అసంపూర్తి ట్యూన్స్ ఆధారంగా ఆమెలో సంగీత పరిజ్ఞానాన్ని పెంచ సాగాడు.

మొదట్లో లిట్జ్, రోజ్‌మేరీ చెయ్యి పట్టుకొని మ్యూజికల్ స్కోర్స్ ఎలా రాయాలో నేర్పించాడు. తన వంతు శిక్షణ పూర్తికాగనే ఫ్రాంజ్‌లిట్జ్ అదృశ్యమైపోయాడు. తరువాత మృతిచెందిన ప్రఖ్యాత సంగీత విద్వాంసుల భూతాలు, రోజ్‌మేరీకి శిక్షణ నివ్వటానికి ముందు కొచ్చాయి. వీటిల్లో బాధోవెన్, బాచ్, స్టుబెర్ట్, రఖ్మనినోవ్ మొదలైన సంగీతం విద్వాంసుల భూతా లున్నాయి. ప్రపంచానికి తెలియని, క్లిష్టమైన ట్యూన్స్ చోపిన్, స్టుబెర్ట్, బీథోవెన్‌లకు సంబంధించిన వెన్నో ఆమెకు కరతలామలకములయ్యాయి. ఆమెకు శిక్షణ నిచ్చేటప్పుడు చోపిన్ ఆమె వేతులను పియానో కీస్ మీద సరియైన పొజిషన్‌లో ఉంచే వాడు. స్టుబెర్ట్ తను సృష్టించిన ట్యూన్స్‌ను ఆమెకు పాడి వినిపించేవాడు. బోధో వెన్ బాచ్ ఆమెకు ముందు మౌఖికంగా బోధించి, తరు వాత ఆమెచేత నోడేషన్స్ రాయించే వారు. ఈ రకమైన శిక్షణలో రోజ్‌మేరీకి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చోపిన్, లిట్జ్ ఆమెకు సాయం చేసేవారు. పాఠాలు నేర్పేటప్పుడు డోర్‌బెల్ మోగటం వంటి ఆటంకాలు ఏర్ప డితే, బోధోవెన్‌కు వాల కోపం వచ్చేది. ఆ సమయంలో అతడు తన మాతృభాషలో 'మైగాడ్' అంటూ అరిచే వాడు.

1964 డిసెంబరులో ఒక చలి రాత్రి...

రోజ్‌మేరీ, ఇగార్ స్ట్రావిన్‌స్కీ రచించిన 'లాస్ట్‌బ్రీజ్' అనే సంపూర్తి ట్యూన్‌ను పియానో మీద వాయించటం మొదలు పెట్టింది. అది విన్న ఇరుగుపొరుగు వారు రోజ్‌మేరీ రికార్డు ప్లేయర్ మీద స్ట్రావిన్‌స్కీ రికార్డు పెట్టిందని భావించారు. ఈ విధంగా అచిరకాలంలోనే ప్రముఖ సంగీత విద్వాంసులు తమ జీవితకాలంలో పూర్తి చేయలేకపోయిన ట్యూన్స్ ఎన్నో రోజ్‌మేరీ ద్వారా వెలుగులోకి వచ్చాయి. అయితే ఆమెకు సంగీత పాఠాలు చెప్పిన భూమి మీద గురువులు, ఆమెకు కనీసం ఒక్క ట్యూన్ అయినా కరెక్టుగా వాయించగల సామర్థ్యం లేదని అభిప్రాయ పడ్డారు. ఈ వాదనలతో నిమిత్తం లేకుండా, ఆమె గతకాలపు ప్రముఖ విద్వాంసుల "మ్యూజిక్‌లో ఋందురాలు అనే పేరు తెచ్చు కున్నది. ప్రపంచంలో అనేక దేశాల నుండి సంగీత విద్వాంసులు బాధోవెన్, బాచ్, స్టుబెర్ట్ రఖ్మనినోవ్‌ల ట్యూన్స్‌కు సంబంధించిన సూక్ష్మమైన విషయాలను నేర్చుకోవటానికి రోజ్‌మేరీని ఆశ్రయించ సాగారు. ఆమె విమర్శకులు సైతం, ఆమె ట్యూన్స్ గతించిన ప్రముఖ విద్వాంసుల ట్యూన్స్‌ను అన్నివిధాల పోలి ఉన్నాయని ఏకాభిప్రాయానికి వచ్చారు.

రోజ్‌మేరీ శత్రువుల సమక్షంలో, ఆమె ప్రజలను మోసం చేస్తున్నది లేనిది తేల్చటానికి ఒక ఇన్వెస్టిగేషన్ జరపబడింది. రోజ్‌మేరీ నిర్భయంగా భూత గురువులు తనకు శిక్షణను ఇచ్చారని అందరి ముందు చాటి చెప్పింది. ఆమెను పరీక్షించిన మనస్తత్వ శాస్త్రవేత్తలు సైతం ఆమె నిజాన్ని చెపుతున్నదని నిర్ధారించారు.

— మహోవాది హనుమంతరాయులు.

# ఎదురుచూపు

ఆ రోజు మే నెల 20వ తారీఖు. సమయం ఉదయం 12 గంటలు. మిట్ట మధ్యాహ్నం ఎండాకాలం కావటంవల్ల సూర్యుడు తన ప్రతాపాన్ని చూపెడుతున్నాడు. అంతటి ఎండను కూడా లెక్క వేయకుండా అతను ఆమె రాకకోసం ఆ చౌరస్తా దగ్గర ఎదురు చూస్తూ నిల్చున్నాడు. ఆమె రాలేదు. అతను నిరుత్సాహపడలేదు. ఆమె వస్తుందనే ధీమా అతనికుంది. అదే అతనికి కొండంత బలాన్నిస్తోంది. సమయం ఎవరికోసం ఆగదన్నట్లుగా పరుగులు తీస్తూనే వుంది. అతను ఎదురుచూడ్డం ఆపలేదు. ఎండకు తోడు వడగాలులు వీస్తున్నాయి. ప్రజలందరూ ఈ ఎండను మేము భరించలేమన్నట్లుగా ఇండ్లలోంచి బయటకు రావటం లేదు. ఒకటీ, ఆరా బస్సులూ, లారీలు పోతున్నాయి. రిక్షావాళ్ళు బాడిగలు దొరకక రిక్షాల్లోనే పతికిలబడ్డారు. అతను పట్టువదలని విక్రమార్కునిలా ఆమె రాక కొరకు ఎదురుచూస్తూనే యున్నాడు. రెప్పవాలిస్తే ఎక్కడ ఆమె ముగ్ధ మోహనరూపం క్షణకా

మినీకథ

లం కనుమరుగైతుందేమోనని అతని ఆతృత! ఆమె జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ అతను ఎదురు చూస్తున్నాడు.

అతనికి తెలుసు ఆమె తప్పకుండా వస్తుందని. జనం ఎవరికి వారు ఇళ్ళకెళ్ళి నిద్రకు ఉపక్రమించారు. గూర్ఖాలు విధి నిర్వహణలోకి వచ్చేరు. ఆమె రాలేదు. అతను ఎదురుచూడ్డం ఆపలేదు. తెల్లవారింది. ఏవో కదలికలు. అవును ఆమె తన మనుషులతో వస్తుంది. అతని ఆనందానికి అవధులు లేవు. అవేమీ బయటకు కనిపించకుండా అతను ఆమె వేపే చూస్తున్నాడు. ఆమె చేతిలో బరువైన పూలదండ. దగ్గరకు వచ్చింది. అతని మెడలో ఆమె పూలహారం వేసింది. జనం చప్పట్లతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఆమెకు దుఃఖంతో కనులు అశ్రువయనాలయినాయి. ఆమె సోనియా! అతను రాజీవ్! పూల జల్లులతో రాజీవ్ విగ్రహం నిండి పోయింది.

*(మే 21న రాజీవుని ప్రథమ వర్ధంతి సందర్భముగా వ్రాయబడినది)*

— జూలూరి మల్లిఖార్జునరావు.